# ఓ సాయంత్రం

తుమ్మల రామకృష్ణ

ఆరు గంటలు కావస్తోంది. 'సత్యం' ఐదున్నరకే వస్తానన్నాడు.

స్టేట్ బ్యాంకు సెంటర్.... కుడి ఎడమల స్వర్గద్వారాలు... ఎదురుగా కిళ్లీ కొట్టూ....తోపుడు బండి మీద కట్‌మిర్చీ.... టిఫిన్ సెంటర్‌లో...... వేడి చేసిన.... ఐటమ్స్ కోసం తొక్కిస లాట.

బలసిన గోమాత ట్రాఫిక్ పోలీసు నిలబడని సిమెంటు దిమ్మెకు గంగడోలును పారవశ్యంతో రుద్దుకుంటోంది. సాధు జంతువు..... నడి రోడ్డు మీద స్వేచ్ఛను ప్రదర్శిస్తూ గాడిదలు నయగారాలు పోతున్నాయి.... ముచ్చటగా ఉంది. కుంటి కుక్క నోట్లో ఎముక ముక్క... మనుషుల్ని తప్పించుకోలేక బిత్తర చూపులు...

నవ్వులు అతికించుకున్న ముఖాలు...

భుజాలు రాపాడుకుంటూ...

ముఖాల్లోకి తొంగి చూసుకుంటూ...

జంటలు... జంటలుగా.. విడి.... విడిగా... ప్రవాహంలా...

కాళ్లు పీకుతున్నాయ్. కూర్చోవడం మాట అటుంచి నిలబడ్డానికి చోటు లేదు..... వగిలిన పుట్టలోంచి వెలుపలికి వస్తున్న చీమల్లా....

"డర్టీ ఫెలో!... టైమ్ చెపుతాడు... టైంకి రాడు... తనతో మాట్లాడడం. ఎడ్యుకేషన్... అందుకోసం వచ్చిన తిప్పలే ఇవన్నీ. ఎంతసేపు నిరీక్షించాలో. ఏమయ్యాడో... బయలు దేరే సమయానికి ఏ శనిగాడైనా తగిలాడేమో.... అప్పులోళ్ళు చుట్టు ముట్టలేదు కదా"

'ఏమో... జీవితాన్ని ప్రేమించేవాడికి మిగిలేది అప్పులు... ఇష్టంగా కొనుక్కున్న పుస్తకాలు.... సత్యం నడిచే వస్తాడు. రిక్షా ఎక్కడు. స్కూటర్ మీద వచ్చే అవకాశం లేదు.

పిట్టగోడ ఖాళీగా ఉంది.

ఎవరూ ఆక్రమించుకున్నట్లు లేదు.

ఎక్కి కూచుంటే సత్యం ఏటు వైపు నుంచీ వచ్చినా కనబడతాడు.

"అయ్యా ధర్మం...."

"దూరంగా ఉండు..."

"బాబూ వది పైసలు ధర్మం చెయ్యండి"

"దగ్గరకు రాకు..."

మన జేబులో చిల్లర డబ్బులు లేవు... పూర్ ఫెలో.... ముఖం మీద ముక్కు లేదు... చేతికి వేళ్లు లేవు. హృదయమే లేని వాళ్లు బాగా బతుకుతున్నారు. డర్టీ కంట్రీ పెంచి పోషిస్తోంది.....

"హలో.... ఒక్కరే ఉన్నారే...."

"సత్యం కోసం ఎదురు చూస్తున్నా..."

"టైమ్ లేదు... మళ్లీ కలుస్తా...."

కాలంతో వ్యాపారం చేయగల నేర్పరి. క్షణాల రూపాయల్ని ఏరుకుంటున్న మనిషి. జబ్బు మనిషి... గుండె పోటు వచ్చినా ఆశ్చర్యపోనక్కరలేదు.

"ఏం..... బ్రదర్..... దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్"



తెరలు తెరలుగా తేలిపోతున్న మబ్బుల్లోంచి రాలిప డుతున్న నల్లని కాంతుల మధ్య నక్షత్రాల మెరుపులు... చేప కన్ను సోయగం... ఎంత అందంగా ఉందో... అంత అందంగా ఎలా పుడుతారో... తప్పకుండా పరిశో ధించాల్సిన విషయం.

"నిన్నే..."

కాన్షస్‌లోకి వచ్చినట్లైంది.

"సారీ... ఎగిరిపోని పక్షి కుక్కీ..."

"సత్యం... రాలేదు"

"తనకోసమే ఎదురు చూస్తున్నా"

"ప్లీజ్ ఒక్క నిమిషం... జెస్ట్ ఒన్ మినిట్... రెడ్డితో చిన్నమాట"

త్రివేది... వేడికోలు నవ్వు తెప్పిస్తోంది.

చిలక పలుకులు తియ్యగా.... ఉప్పగా....

"నిన్న చెప్పిన పద్యం మళ్లీ చెప్పూ...."

"పద్యం కాదు...."

కళింగ వాణి మధురవాణి.....

వెన్నెల తాగిన రాజేశ్వరి...

చివరకు మిగిలిన అమృతం....

"నేషనల్ సెమినార్... థర్డ్ వరల్డ్ లిటరేచర్... రాకూడదా...."

ఇతోఫియాలో .... పూర్ క్రియేచర్....

కలోనియలిజం .... ఇంపీరియలిజం... వలస వాద సామ్రాజ్యవాదాలు...

తన్ని పడదోయడం, పడదోసి తన్నడం.

"సారీ...." ఇంగ్లీమ వదమే పడింది. బానిసబుద్ధి...

సత్యం జాడ కనబడ్డం లేదు.... ఎక్కడో మునిగి మరెక్కడో తేలుతాడు...

వస్తాడో....

రాడో...

"బైటూ ..... టీ"

"నీ ఇష్టం..."

నీటి మీద తెప్పలా...

"రే బాబూ..... .ఒకటిలో రెండు... అర్థంటు ఏమీ లేదు...

అట్లే రెండు సిగరెట్లు పెద్దవి. పాన్ షాపులో నా పేరు చెప్పూ..."

పాన్ సెంటర్.. టిఫిన్ సెంటర్.... జంట కవుల్లా వెలిగిపోతున్నాయ్ !

సాయంకాలం... పద్మ వ్యూహం...

వెళ్లడం సులువే... రావడం కష్టం...

తినడం కోసమే పుట్టినట్లు...

పుట్టిందే తినడానికన్నట్లు...

చూసే కొద్దీ అసహ్యం... అసహ్యంలో అసహ్యం.... అలవాటైన అసహ్యం...

పిట్టగోడ మీద కూర్చున్నా మాటలు స్పష్టంగానే వినిపిస్తున్నాయి.

"..... నాశనమైపోయింది"

"కుంభకోణాలు..."

"ఎవడికుంది నీతి... ఎదుటవాడికి లేదనడానికి..."

"రంగుల వల... అందమైన దోపిడీ"

"పైరవీలు... అధికారం... అంగబలం"

కుర్రోడు పొట్టిగా ఉన్నా.... పద్మ వ్యూహాన్ని ఛేదించా డు.

పావలా డబ్బులు సాహసం చేయిస్తుంది.

నికోటిన్.. టేస్టులో 'టీ' కలిసిపోతోంది. టీ... కాదు.... రంగు నీరు...

"నమస్తే..."

"పోతపోసిన విగ్రహం. లైటు వెల్తుర్లో మిలమిల మెరుస్తున్న బట్టతల. తెల్లని పలువరస..

"మిమ్మల్ని ఇక్కడ చాలా సార్లు చూశా..."

"మంచిది"

"మీ మాటలు అదోలా ఉంటాయి..."

"ఉండచ్చు"

"మీరు తైత్తిరీయం చదివారా"

"లేదు"

"నీతి నియమావళి"

"లేదు..."

"శ్రీ...."

"లేదు.... లేదు.... లేదు ఇడియట్‌లా మాట్లాడకు. షూట్ చేసి పారేస్తా... చెప్పడానికి నువ్వెవరు.... ఇష్టం వచ్చింది. చదువుతా...."

"పోనీ బ్రదర్ అంత కోపం ఎందుకు"

కోపం కాదు త్రివేది. కడుపు మంట. స్లోపాయిజన్.... ఇన్‌ఫ్లూయెన్స్...

మూడంత పాడైపోయింది. ఉదయం వాడొచ్చి పిచ్చి కూతలు కూశాడు. బ్రూట్స్....

"రోజా.... మీరు దేన్ని గురించి మాట్లాడుతారు?"

మళ్లీబుద్ధిలేని ప్రశ్న..

దేన్ని గురించి మాట్లాడకూడదు...

జమ్మూ... జార్ఖండ్...

లిబియా... సోమాలియా...

బీచ్‌వల్లి..... టాంక్‌బండ్...

రైలు బోగీలు తగలబెట్టడం....

మందిరం... మసీదు....

మందు పాతర్లు... ఎదురు కాల్పులు...

మాట్లాడడానికి ఎన్ని లేవు...

"హలో త్రివేది... నీ కోసమే వెదుకుతున్నా..."

"రా... రా.... మా మిత్రుడు కూడా ఉన్నాడు."

"ఏం... ఆలోచించావ్ ఆ విషయం గురించి?"

గొంతులో దర్పం లేదు. వేడికోలు కాదు. సాదా సీదాగానే ఉంది.

"ఆ విషయం నాకొదిలేయ్... నిశ్చింతగా ఉండు... నువ్వు కంగారుపడి నన్ను కంగారు పెట్టకు...

త్రివేది నావైపుకు తిరిగి వదం సరిగ్గా పడిందా అన్నాడు.

మొలక నవ్వు నవ్వాడు. ఎదుట వ్యక్తికి సంతోషం ఎక్కువైంది.

"వాడు పాస్ కాకుంటే దేశానికి వచ్చిన నష్టమేమీ లేదు"

"ఒరే సారు... వాళ్లకు మంచి కాఫీ ఇవ్వరా.... అట్లే ఓ అర్ధ పాకెట్ సిగరెట్స్ పట్టుకొనిరా... కలకత్తాలో మంచిగా మూడు సాదాపాన్లు కట్టించుకురా... ఇదుగో లెఖ్ఖ తీసు కుపో...."

త్రివేదిని అర్థం చేసుకోవడం కష్టం.

ఏ క్షణంలో ఏమి మాట్లాడతాడో తనకే తెలియదు.

ఉన్నట్లుండి మాట్లాడుతూ మాట్లాడుతూ చెప్పాపెట్ట కుండా ఎక్కడికో వెళ్లిపోతాడు. మళ్ళీ వస్తాడు. కల్పు కుంటాడు. విడిపోతాడు.

వంటి నందులో తగులుకున్న వక్కపలుకును అతినే ర్పుగా వెలికి తీసే ప్రయత్నంలో నాలుక నిమగ్నమైంది. విషాదం నిండిన గొంతుల్లోంచి తియ్యని బాధ....

ముఖేష్... సైగల్ .... రఫీ.... లతా.... ఆషా....

పెద్ద మ్యూజిక్ లవర్‌లా గున్నాడు.

చెరుకు రసం... ఫ్రూట్ జ్యూస్....

మురికి మురికిగా.... దర్టీగా గాడిదలు ..... పందులు

సత్యం మాత్రం రాలేదు.... ఇక రాడేమో... అసలు ఊర్లో ఉన్నాడో లేదో ఏమో....రేపటికి గాని తన ఉనికి తెలియదు....

"ఏం... త్రివేది తీరికేనా...."

చిరునవ్వు....

"దీపక్... జాకబ్... అశోక్‌లకు ఫోన్ చేసి చెప్పనా..."

"నీ ఇష్టం..."

"ఇంపోర్టెడ్... నిన్ననే...."

పెదవుల మీద చిరునవ్వు... ముఖంలో వింత వెలు గు.....

"సారీ... మిత్రమా... ధనవంతులు పిలిస్తే కాదనకూ డదు... అన్నీ వాళ్ల చేతుల్లో ఉన్నాయి."

త్రివేది ప్రవాహంలో కల్సిపోయాడు.

ఏ.సి.... జానీ... పీటర్... ఎంతో మజా...

ఖరీదైన సిగరెట్లు.. ఖారా కిల్లీలు....

ట్రాన్స్‌ఫర్లు... కాంట్రాక్ట్స్...... ఉద్యోగాలు.... నవ్వు లు... కేరింతలు....

ఉద్రేకపు మాటలు... ప్రేమలు... త్యాగాలు.... వాగ్దానా లు... ఆప్యాయతలు..... కౌగిలింతలు.... చీత్కారాలు....

పైరవీలు... ఎన్నో... ఎన్నెన్నో... అక్కడే.... అప్పుడే......

పల్చటి చీకటి.... గుడ్డి వెలుతురు... అన్నిటికీ సాక్ష్యం...

ఈ రోజుకి ఇక సత్యం వచ్చేటట్లు లేదు...

సత్యం కోసం ఎదురు చూడ్డంలో విసుగూ వుంది... థ్రిల్ కూడా ఉంది.

జీవితం పొరల క్రింద నన్నటి కదలిక...

గొప్ప 'సత్యం' తెలిసొచ్చింది..

ఈ సంచికతోబాటు 64 పేజీల పంచాంగాన్ని ఉచితంగా ఇస్తున్నందువల్ల ఆదివారం అనుబంధంలో పేజీలు తగ్గించక తప్పలేదు. అందువల్ల రెగ్యులర్ శీర్షికలు కొన్ని ఈ వారం ఆపివేయవలసి వచ్చిందని పాఠకులకు మనవి.

-ఎడిటర్